KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :37 | సోమవారం , 06 జనవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## నేటిమాట

"ఆదర్శాలు గొప్పవైనంత మాత్రాన ప్రయోజనమేమి? వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సార్థకత."

-భగత్ సింగ్



# సంచలనం రేపుతున్న రేవంత్ సొంత సర్వే



- ప్రజా వ్యతిరేకతతో కుదేలవుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- ఏడాది పాలనపై సర్వే చేయించుకున్న సిఎం రేవంత్
- 26 మంది ఎమ్మెల్యేలు 'రెడ్ జోన్' లో,14 మంది 'ఆరెంజ్ జోన్'లో
- రెడ్ జోన్‌లో ఉన్న ఎమ్మెల్యేల స్థానంలో.. అగ్రస్థానంలో రేవంత్
- 8 నుంచి 10 మంది ఇసుక అక్రమ రవాణా, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో సెటిల్మెంట్ లు
- 'ఆరెంజ్ జోన్' లోని ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం
- ఇద్దరు మంత్రుల పనితీరుపై కూడా అసంతృప్తి

(శ్రీధర్ యాలాల - రాజకీయ విశ్లేషకులు)

ఈ సర్వే ప్రకారం, 65 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత, బీఆర్ఎస్ నుండి 10 మంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు. అయితే 26 మంది ఎమ్మెల్యేలు 'రెడ్ జోన్' లో, 14 మంది 'ఆరెంజ్ జోన్' లో, మిగతా వారు 'సేఫ్ జోన్' లో ఉన్నారని వర్గాలు వెల్లడించాయి. కొంతమంది మంత్రులు వారి నియోజకవర్గాల్లో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసినందుకు విమర్శలను ఎదుర్కొంటున్నారు. 'రెడ్ జోన్' లో ఉన్న ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలను సందర్శించకుండా, హైదరాబాదులో ఎక్కువ సమయం గడుపుతున్నారు. వారు వారి వ్యాపార ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.

2లో

# కేసీఆర్ రైతుబంధు... రేవంత్ రెడ్డి రాబందు



3లో

- రేవంత్ పై నిప్పులు చెరిగిన కేటీఆర్
- కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన
- రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడంపై ఆగ్రహం
- కపట నాటకాలకు, అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/ రేవంత్
- డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అన్న రాహుల్ గాంధీ ఎక్కడ?
- రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా
- సంబరాలు కోతలు పెట్టినందుకు చేయాలా?
- రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారు
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది రేవంత్ రెడ్డి
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని అనడం సిగ్గుచేటు
- సీఎం పదవిలో ఉంది తెలంగాణను కించపరిచారు
- ఆర్థిక పరిస్థితి కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగోలేదు
- 420 హామీల పరిస్థితి ఏంటీ..?
- రైతులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

హైదరాబాద్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు.

# ఐటీ, ఫార్మా రంగంలో మనమే టాప్

- సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు హైదరాబాద్ వేదికగా జరగడం హర్షణీయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విదేశాలకు వెళ్లిన తెలుగు వారంతా ఇలా ఒక వేదిక మీదకు రావడం సంతోషంగా ఉందన్నారు. విదేశాలకు వెళ్లిన వారికి.. తెలుగుతో అనుబంధం తగ్గిపోతోందన్నారు. భారతదేశానికి ఐటీని తీసుకువచ్చి రాజీవ్‌గాంధీ మంచి బాటలు వేశారని గుర్తు చేశారు.



2 లో

# జాబ్ క్యాలెండర్‌పై సీఎం రేవంత్

హైదరాబాద్: జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించిన 20 మందికి ఆర్థిక సాయం అందజేశారు.



2 లో



2 లో

## కాంగ్రెస్ టైం పాస్ చేస్తోంది...

బీఆర్ఎస్ న ఘర్ కా నా ఘాట్కా

- కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్



2 లో

## ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు -హరీశ్‌రావు

# ఎన్ని ఇబ్బందులున్నా.. రైతులకు తాము రుణ మాఫీ

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ) ఎన్ని ఇబ్బందులున్నా.. రైతులకు తాము రుణ మాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రూ. లక్ష రుణ మాఫీ చేయ లేని వాళ్లు కూడా మాట్లాడుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు. ఆదివారం వరంగల్‌లో డిప్యూసీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వ లేక పోతున్నారన్నారని మండిపడ్డారు.



3లో

## డిప్యూటీ సీఎం కాన్వాయ్‌కి ఘోర ప్రమాదం..

వ ల్టీకొట్టిన వాహనం.. త్రుటిలో బయటపడ్డారు..!

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాన్వాయ్‌కి ఘోర ప్రమాదం జరిగింది. ఆదివారం రోజు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వరంగల్ పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా.. వరంగల్ వెళ్తున్న క్రమంలో జనగామలోని పెంబర్తి కళాతోరణం చేరుకోగానే.. భట్టి విక్రమార్క కాన్వాయ్‌లోని ఒక పోలీస్ వాహనం ప్రమాదవశాత్తు అదుపుతప్పి పల్టీలు కొడుతూ రోడ్డు పక్కనున్న చెట్లలోకి దూసుకెళ్లింది.



2 లో

# సీఎంఆర్ కాలేజీ కేసులో ఇద్దరు అరెస్ట్..

## బాత్రూమ్‌ల్లోకి తొంగిచూసినట్లు గుర్తింపు!

హైదరాబాద్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ) సీఎంఆర్ కాలేజీ కేసులో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్‌కు చెందిన నందా కిశోర్, గోవింద్ కుమార్ అరెస్ట్ అయ్యారు. వీరు అమ్మాయిల హాస్టల్లోని బాత్రూమ్‌ల్లోకి తొంగిచూసినట్లు గుర్తించారు. కిశోర్, గోవింద్‌తో పాటు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సీఎంఆర్ కాలేజీ ఛైర్మన్ చామకూర గోపాల్‌రెడ్డిపైనా కేసు నమోదు అయినట్టు తెలుస్తోంది.

సీఎంఆర్ కాలేజీ డైరెక్టర్ జంగారెడ్డి, ప్రిన్సిపల్ అనంతనారాయణ, వార్డెన్ ప్రీతిరెడ్డి, క్యాంపస్ వార్డెన్ ధనలక్ష్మిపై పోలీసులు కేసు నమోదు చేసినట్టు సమాచారం. కిశోర్, గోవింద్ విద్యార్థినులను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసినా.. యాజమాన్యం పట్టించుకోకుండా వదిలిపెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో యాజమాన్యం బెదిరింపులకు దిగినట్టు విద్యార్థులు ఆరోపిస్తున్నారు.




3లో

## ఓయో కొత్త రూల్స్.. పెళ్లికాని జంటలకు ఇకపై నో ఎంట్రీ



3లో

ప్రేమికులు, పెళ్లికాని జంటలు చాలామంది కాలక్షేపంకోసం ఓయో రూమ్స్ ను ఎంచుకుంటుంటారు. వారికి అత్యంత ఇష్టమైన ప్రదేశాల్లో ఒకటిగా అవి మారిపోయాయి. నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా దేశ వ్యాప్తంగా ఒక్కరోజే మిలియన్ పైగా ఓయో రూమ్స్ బుకింగ్స్ జరిగాయి. దీనిని బట్టి చూస్తే ఓయో రూమ్స్ కు ఏ స్థాయిలో డిమాండ్ ఉందో అర్థమవుతుంది.



3లో

అయ్యప్ప సొసైటీలో ఐదంతస్తుల భవనం కూల్చివేత



5లో

మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఖబడ్దార్ జాగ్రత్త... ఎంపీ డీకే అరుణ



4లో

తగ్గిన జేసీ..

క్షమించమ్మా.. పెద్దోడిని ఆవేశంలో అనేశానంటూ మాధవీలతకు సారీ



బుమ్రాకు గాయం!

7లో



8లో

త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల నా ఆనందం కోల్పోయాను.. పూనమ్ కౌర్.

# సంచలనం రేపుతున్న రేవంత్ సొంత సర్వే

(శ్రీధర్ యాలాల – రాజకీయ విశ్లేషకులు)

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన సర్వే రిపోర్ట్ ఒకటి వెలుగులోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతుండగా, పార్టీ ప్రధాన వ్యూహకర్త సునీల్ కొనుగోలు నిర్వహించిన సర్వే ప్రజల అసంతృప్తిని ప్రదర్శించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారని రిపోర్ట్ పేర్కొంది.



ఈ సర్వే ప్రకారం, 65 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత, బీఆర్ఎస్ నుండి 10 మంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారు. అయితే 26 మంది ఎమ్మెల్యేలు 'రెడ్ జోన్' లో, 14 మంది 'ఆరెంజ్ జోన్' లో, మిగతా వారు 'సేఫ్ జోన్' లో ఉన్నారని వర్గాలు వెల్లడించాయి. కొంతమంది మంత్రులు వారి నియోజకవర్గాల్లో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసినందుకు విమర్శలను ఎదుర్కొంటున్నారు. 'రెడ్ జోన్' లో ఉన్న ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలను సందర్శించకుండా, హైదరాబాదులో ఎక్కువ సమయం గడుపుతున్నారు. వారు వారి వ్యాపార ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. మరి కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అక్రమ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపించాయి. వీరిలో 8 నుంచి 10 మంది ఇసుక అక్రమ రవాణా, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పంక్తులు కలిగించే కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నారని సమాచారం.

'ఆరెంజ్ జోన్' లోని ఎమ్మెల్యేలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమై, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు సర్వే వివరించింది. అలాగే, కొంతమంది మంత్రులు ఇతర అసెంబ్లీ నియోజకవర్గాలలో జోక్యం చేసుకుంటున్నారని, ఇతర రాష్ట్రాల వ్యవహారాల్లో పాల్గొంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశం వర్గాల్లో తీవ్రమైన చర్చనీయాంశంగా మారింది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయ్యింది. ఈ ఏడాది కాలంలో రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది అని తెలుసుకోడానికి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కొనుగోలుతో సర్వే చేయించారు. ఇప్పుడు ఆ సర్వే సిఎం రేవంత్ రెడ్డిని టెన్షన్‌లోకి నెట్టేసింది. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకత పెరిగిందని, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రిపోర్ట్ లో తేలింది. పైగా 6 గ్యారంటీలపై, ఋణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలు సరిగ్గా అమలు చేయకపోవడంతో ప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వం ఆగ్రహంతో ఉన్నారని సర్వే సారాంశం. రేవంత్ రెడ్డి పాలనను కేసీఆర్ పాలంతో పోల్చుకుంటూ అప్పుడే బాగుండె అని చర్చ జరుగుతుందని సర్వేలో తేలింది. ఈ ఏడాది కాలంలో కేవలం కేసీఆర్ ఫ్యామిలీని తిట్టడం తప్ప ప్రజల కోసం చేసిందేమి లేదని, పైగా హైడ్రా లాంటి వ్యవస్థలతో ప్రజలకు నీలువ నీడ లేకుండా చేశాడు అని ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతునట్టు తేలింది.

దాంతో కంగుతున్న సిఎం రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి పెట్టాడు. గత 15 రోజులుగా చూస్తే ముఖ్యమంత్రిలో మార్పు వచ్చినట్టు స్పష్టంగా కనిపిస్తుంది. శాఖలపై గత ఏడాది కాలంగా ఎలాంటి సమీక్షలు చేయని సిఎం రేవంత్ రెడ్డి, గత 2 – 3 రోజుల నుండి శాఖలపై సమీక్షలు మొదలు పెట్టాడు. కొత్త సంవత్సరం సందర్భంగా తనను కలిసిని ఎంఎల్ఏలతో అందరి జాతకాలు నా దగ్గర ఉన్నాయి, మీ పని తీరు మార్చుకోండి అని హెచ్చరిక చేశాడు. నేను మారాను, మీరు మారండి అని చెప్పాడు. అంటే తాను కూడా మారాను తన మీద కూడా వ్యతిరేక ఉంది అని స్పష్టమవుతుంది. ఇదంతా సునీల్ కొనుగోలు సర్వే ఫలితమే. పైగా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు ఉన్నాయి. ఆ ఎన్నికల్లో గెలవాలి అంటే ఏం చేయాలి ఆలోచిస్తున్నాడు. ఎంఎల్ఏలను క్షేత్ర స్థాయిలో పర్యటించాలని ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. తాను కూడా జిల్లాల పర్యటనలను ప్రారంభించాలి అనుకుంటునట్టు తెలుస్తుంది.

దావోస్ పర్యటన తర్వాత రేవంత్ జిలాల బయట పట్టవచ్చు అని సన్నిత వర్గాలనుండి సమాచారం. అలాగే ఒకరిద్దరు మంత్రుల పనితీరుపై కూడా అసంతృప్తితో ఉన్నట్టు, వారిని మంత్రి వర్గంనుండి తీసే ఛాన్స్ ఉందని తెలుస్తుంది. అలాగే స్థానిక సంస్థల లోపే మంత్రి వర్గ విస్తరణ చేయాలని యోచిస్తునట్టు సమాచారం. కానీ హై కమాండ్ ఎంతవరకు మంత్రి వర్గ విస్తరణ అనుమతి ఇస్తుందో చూడాలి.

ఏది ఏమైనా తెలంగాణ ప్రజల రేవంత్ సర్కారు పై ప్రజా వ్యతిరేకత పెరిగిందని, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని సునీల్ కొనుగోలు చేసిన సర్వే రిపోర్ట్ లో తేలింది. ఈ పరిణామాల నేపథ్యంలో, రానున్న ఎన్నికలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కీలకమైన పరీక్షగా మారాయి. ప్రజా వ్యతిరేకతను తగ్గించేందుకు ప్రభుత్వం చేసిన మార్పులు ప్రభావం చూపుతాయా? కేసీఆర్ ఫ్యామిలీపై విమర్శలు చేయడం కంటే పాలనపై దృష్టి పెడతారా? అన్నది సమాధానాన్ని వేచిచూడాల్సి ఉంది.

## ఐటీ, ఫార్మా రంగంలో మనమే టాప్ – సీఎం రేవంత్ రెడ్డి

రాజీవ్‌గాంధీ వేసిన బాటను సీఎం చంద్రబాబు నాయుడితోపాటు మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కొనసాగించారని చెప్పారు. ఐటీ, ఫార్మా రంగంలో.. మన ప్రాధాన్యత ప్రపంచానికి తెలిసి వచ్చిందన్నారు. పాలిటిక్స్, సినిమా రంగంలో రాణించాలంటే తెలుగు భాష ఎంతో ఉపయోగమని చెప్పారు. నాలెడ్జ్ కోసం ఏ భాష నేర్చుకున్నా.. కానీ తెలుగు భాషను మాత్రం తక్కువ చేయొద్దని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. తెలుగు సినీ రంగం హాలీవుడ్ స్థాయిలో ప్రభావం చూపడం శుభపరిణామని ఆయన వ్యాఖ్యానించారు.

మూడు దశాబ్దాల క్రితం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేతుల మీదుగా ప్రపంచ తెలంగాణ సమాఖ్య ప్రారంభమైందని గుర్తు చేశారు. దేశంలోనే హిందీ తరువాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అని చెప్పారు. దేశ రాజకీయాల్లో ఎంతో మంది తెలుగు వారు క్రియాశీలకంగా వ్యవహరించారంటూ నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్, వెంకటస్వామి, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు తదితరుల పేర్లను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

కానీ ప్రస్తుత దేశ రాజకీయాల్లో తెలుగు వారి ప్రాభవం తగ్గిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయం, సినీ, వాణిజ్య రంగాల్లో రాణించినా మన భాషను మాత్రం మరిచి పోవద్దన్నారు. పర భాషా జ్ఞానం సంపాదించాలి%ా% కానీ మన భాషను గౌరవించుకోవాలన్నారు. తెలుగును గౌరవిస్తూ ఈ మధ్య కాలంలో తమ ప్రభుత్వం జీవోలను ఈ భాషలోనే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని వివరించారు.

తాను విదేశాల్లో పర్యటన సందర్భంగా... దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లిన సమయంలో ఎంతో మంది తెలుగు వారు తనను కలిశారని చెప్పారు. ఆయా దేశాల్లో స్థిరపడిన తెలుగు వారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని పిలుపు ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ రైజింగ్ నినాదంతో 2050 అభివృద్ధి ప్రణాళికలతో తాము ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ప్రపంచంలో అత్యున్నత నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికలు సైతం సిద్ధం చేస్తుందన్నారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ టైం పాస్ చేస్తోంది...

## బీఆర్ఎస్ న ఘర్ కా నా ఘాట్కా – కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్

రోడ్లు, రైల్వే, ఎయిర్ పోర్ట్‌లు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ తెలిపారు. అమెరికా లాంటి దేశాల్లో కూడా ఈ రంగంలో అభివృద్ధి సాధించిందని అన్నారు అందుకే భారతదేశాన్ని కూడా అగ్ర రాజ్యంగా మార్చాలనే లక్ష్యంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు విడుదల చేశారని ప్రకటించారు. గ్రామాల నుంచి నగరానికి, రాజధాని వరకు రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. పదేళ్లలో తెలంగాణకు రూ.32వేల కోట్లు రైల్వే కోసం విడుదల చేశారని గుర్తుచేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ.720 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రేపు(సోమవారం) వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభిస్తారని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఇక్కడ నుంచి ప్రయాణం చేస్తాయని వివరించారు. 25 రైళ్ల రాకపోకలు కూడా రేపటి నుంచి ప్రారంభం కానున్నాయని అన్నారు.

### కాంగ్రెస్ టైం పాస్ చేస్తోంది..

ఎన్డీఏ తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలతో మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. ఏడాదిగా కాంగ్రెస్ టైం పాస్ చేసిందని విమర్శించారు. ఫాం హౌస్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేసింగ్ కేసు అంటూ టైం పాస్ చేస్తున్నారని మండిపడ్డారు. పాలన ఎలా చేయాలనే దానిపై కాకుండా మోసంతో రెండోసారి ఎలా గెలవాలో ప్లాన్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకల్ బాడీ ఎన్నికలు రావడంతోనే సీఎం ఈ ప్రకటనలు చేస్తున్నారని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎలా టైం పాస్ చేసి మోసం చేసిందో అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటనలతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. తమను గెలిపిస్తే రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. ఈ ప్రకటనతో రైతులు అందరూ కాంగ్రెస్‌కు ఓటేశారని చెప్పారు. రూ.15 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు రూ.12వేలు ఇస్తామని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రూ.18వేలు రైతుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటి వరకు వేస్తారో చెప్పాలని నిలదీశారు. రూ. 12600కోట్లు రైతులకు రైతు భరోసా కింద ఇవ్వాలని కోరారు.

### రైతు బోనస్ 25శాతం అందలేదు..

రైతు బోనస్ కూడా 25శాతం రైతులకు అందలేదని చెప్పారు. నిరుద్యోగ యువతకు 40 లక్షల మందికి రూ.48వేలు బకాయి పడ్డారన్నారు. రూ.19,200 కోట్లు ఖర్చు అవుతుంది.. ఎప్పుడు ఇస్తారు.. ఎలా ఇస్తారో చెప్పాలని అడిగారు. జనవరి 26వ తేదీ లోపు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. మహిళలకు ఇస్తానన్న రూ.2,500లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి అంటే లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఎక్కడ నుంచి తెస్తారో స్పష్టం చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే రూ.70వేల కోట్లు అప్పు చేశారని అన్నారు. బడ్జెట్‌లో చెప్పిన దానికంటే ఎక్కువ అప్పు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 6లక్షల కోట్లు అప్పు చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ. 6 లక్షల కోట్ల అప్పు చేస్తుందని ఆరోపించారు. తెలంగాణను శ్రీలంకలాగా మార్చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో 30వేల కోట్ల రూపాయలు అప్పు కావాలని ఆర్బీఐ వద్దకు రేవంత్ ప్రభుత్వం వెళ్లింది నిజం కాదా అని బండి సంజయ్ ప్రశ్నించారు.

### భూములు తాకట్టు పెడుతున్నారు..

"భూములు తాకట్టు పెట్టి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసా పూర్తిగా ఒక బోనస్. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఇక రైతు భరోసా వేయరు. కాంగ్రెస్‌కు రైతు ఓటేసే ప్రసక్తే లేదు.. మిగతా వారు వద్దనుకుని వదిలేస్తుంది కాంగ్రెస్ పార్టీ. మిగతా వర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రసక్తే లేదని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే భస్మాసుర హస్తం. అధినాయకత్వానికి నెలనెలా ఢిల్లీ వెళ్లి కప్పం కడుతున్నారు. కొందరు మంత్రులు 14శాతం కమీషన్ వసూలు చేస్తున్నారు. రేయిన్ బో ఆస్పత్రిలో దోపిడీ సాగుతోంది. కార్పొరేట్ ఆస్పత్రులు దోపిడీ చేస్తున్నాయి. గతంలో బీర్ఎస్ పార్టీని గెలిపించారు అని కాంగ్రెస్ నేతలు కూడా తమను గెలిపిస్తారని అనుకుంటున్నారు" అని బండి సంజయ్ మండిపడ్డారు.

### కేసీఆర్ విశ్వాసఘాతకుడు..

"గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్ పార్టీ "న ఘర్ కా నా ఘాట్కా" అన్నట్టు తయారైంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అత్యధిక స్థానాలు బీజేపీ గెలుస్తుంది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చనిపోతే కనీసం సంతాపం తెలియజేయని మూరు?డు కేసీఆర్. కేసీఆర్ అంటేనే విశ్వాసఘాతకుడు. బీఆర్ఎస్‌లో కుటుంబానికి మినహా మిగతా వారికి ఎందుకు పదవులు ఇవ్వడం లేదు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా కేసీఆర్ బయటకు రాకపోతే ఎలా. ఎన్నికలు వచ్చిన వెంటనే ఆయన బయటకు వస్తే ప్రజలు ఓటేస్తారా..?? బీఆర్ఎస్ పార్టీ ఇక అధికారంలోకి రాదు.. ప్రజలు ఓటేయరు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకానికి, ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చారో చెబుతారా..?? కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులపై చర్చకు, లెక్కలు ఇచ్చేందుకు మేం సిద్ధం. ఇదే అంశంపై స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమా.?? దేశంలో చక్రం తిప్పుతా అన్నాడు కేసీఆర్.. ఏం చేసిండు.?? కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఔట్ డేటెడ్ పార్టీ. కేసీఆర్ బీఆర్ఎస్‌లో ఏమైనా ఎక్స్ట్రా ప్లేయరా...?? కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చకపోతే ఆయా రాష్ట్రాల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పినట్లే.. తెలంగాణలో కూడా గుణపాఠం చెబుతారు" అని బండి సంజయ్ హెచ్చరించారు.

# డిప్యూటీ సీఎం కాన్వాయ్‌కి ఘోర ప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న ఎస్ఐ చెన్నకేశవులతో పాటు డ్రైవర్ గాయాలపాలయ్యారు. అయితే.. వీరిద్దరిని హుటాహుటిన సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేకపోవటంతో.. అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కాగా.. వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 15వ డివిజన్ లో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి మొగిలి చెర్లలో భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అబద్ధాలతో పదేళ్లు మోసం చేసిందని, కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి రూ.లక్ష రుణమాఫీ చేయనివాళ్లు కూడా నేడు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. తాము ఏడాదిలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహించడంతో పాటు వివిధ శాఖల్లో మొత్తం 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ పనులు చేస్తామని పార్టీకి ఓట్లువేయించింది నాయకులేనని అలాంటి నాయకులు ఇప్పుడు ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వాస్తవాలను వివరించాలన్నారు.

అంతకుముందు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థుల ఆరోగ్యంగా ఉండాలని.. పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచిందన్నారు.

ఇదిలా ఉండగా.. భట్టి విక్రమార్క వరంగల్ పర్యటన నేపథ్యంలో కాస్త ఉద్రిక్తత నెలకొంది. భట్టి విక్రమార్కను కలిసి రైతు భరోసా అమలుపై వినతి పత్రం ఇస్తానంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పోలీసులను అనుమతి కోరారు. దీంతో.. పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా.. పెద్ది సుదర్శన్ రెడ్డిని పోలీసులు ఆఫీసులోనే ఉంచి తాళం వేశారు.

## ఇంకా ఎన్నాళ్లు తప్పించుకుంటారు – హరీశ్‌రావు

హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఇతర నాయకులను నిర్బంధించడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్ చేసిన మోసంపై వరంగల్ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చే ప్రయత్నం చేస్తే అడ్డుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు.రైతు భరోసా కింద ఎకరాకు రూ. 7,500 ఇస్తామని చెప్పి మాట తప్పిన మీ తీరును చూసి యావత్ తెలంగాణ రైతాంగం ఛీదరించుకుంటున్నదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు విమర్శించారు. ఎక్కడ రైతులు తిరగబడతారో అని.. మంత్రుల పర్యటనల్లో భారీగా పోలీసులను మోహరించి ఎన్నాళ్ళు తప్పించుకుంటారని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా మిమ్మల్ని ఎండగడుతూనే ఉంటామని.. ఎక్కడికక్కడ నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. పెద్ది సుదర్శన్ రెడ్డితో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

విలేకరులు కావలెను..

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా?

నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా?

మన క్రాంతి తెలుగు దిన పత్రికలో

పనిచేయుటకు మండలాల వారీగా విలేఖరులు,

యాడ్ ఎగ్జిక్యూటివ్ లు (పురుషులు మరియు స్త్రీలు) కావలెను.

కాల్ : 9281041008 వెబ్: https://epaper.krtvnews.com

ఈమెయిల్: krtv.md@gmail.com

# జాబ్ క్యాలెండర్‌పై సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

సివిల్స్ ఇంటర్వ్యూ కు ఎంపికైన ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారని .. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు.

సివిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలని తమ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. బీహార్ నుంచి అత్యధికంగా సివిల్స్‌లో రాణిస్తున్నారని అన్నారు. అలాంటి ప్రత్యేక శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉండాలని, వారికి ఆర్థికంగా సహకారం అందించాలని రాజీవ్ సివిల్స్ అభయహస్తం ద్వారా రూ.లక్ష సాయం అందిస్తున్నామని ప్రకటించారు. ఇది ఆర్థిక సాయం కాదు%ా% ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలని అన్నారు. కష్టంతో కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుందని చెప్పారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్స్‌లో సెలెక్ట్ అవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 55143 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గుర్తుచేశారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

14 ఏళ్లుగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించలేని.. కానీ తాము అడ్డంకులను, కుట్రలను అధిగమించి 563 గ్రూప్ 1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామని ఉద్ఘాటించారు. మార్చి 31 లోగా 563 గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాలను పూర్తిచేయబోతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ఆలోచించేది యువత భవిష్యత్ కోసమే అని చెప్పారు. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను అన్నిరకాలుగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. దేశంలో అత్యధికంగా మన రాష్ట్రం నుంచి సివిల్స్‌లో ఎంపికవుతారని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదుగుతోందని అన్నారు. గ్లోబల్ సిటీ హైదరాబాద్‌లో అవకాశాలు ఎక్కువ అని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు రావాలని చెప్పారు. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. తమ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తుందని అన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# తెలంగాణ

## ఎన్ని ఇబ్బందులున్నా.. రైతులకు తాము రుణ మాఫీ

### - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి 3,500 ఇళ్లకు తగ్గకుండా ఇస్తామని ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేల ఇస్తామన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా తమ పథకాలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఆపబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గత 10 ఏళ్లలో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.

ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే రూ. లక్ష రుణమాఫీ సైతం చేయ లేక పోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి కూడా రుణమాఫీ చెయ్య లేక చేతులు ఎత్తేసిందని ఎద్దేవా చేశారు. తాము ఇచ్చిన హామీలను నిబద్ధతతో కచ్చితంగా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణ మాఫీ కాకపోతే తప్పకుండా చేస్తామని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, కేటీఆర్‌లు అడ్డగోలుగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరి మాటలు చూస్తుంటే.. కడుపు తరుక్కుపోతుందని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 56 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక రైతులకు బోనస్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కానీ ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ.. తన సోషల్ మీడియాతోపాటు తన పత్రికలో విషప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.

ప్రతి ఎకరాకు ఎలాంటి షరతులు లేకుండా తమ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందని ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 26వ తేదీన నుంచి రైతు భరోసా పంపిణీ చేస్తామన్నారు. ఎవరు అడ్డు పడిన.. ఎన్ని కుట్రల చేసిన రైతు భరోసా పథకాన్ని మాత్రం అమలు చేసి తీరుతామని చెప్పారు. రైతుల పక్షానే తమ ప్రభుత్వం నిలబడుతోందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క్ పిలుపు నిచ్చారు.

### సింగరేణి అనేది తెలంగాణకు తలమానికం

సింగరేణి అనేది తెలంగాణకు తలమానికమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిని ప్రపంచస్థాయి సంస్థగా మారుస్తామన్నారు. డబ్బు కారణంగా సివిల్స్ అభ్యర్థులు మధ్యలో ఆగిపోకూడదని చెప్పారు. అభ్యర్థులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### బీబీనగర్ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసిన మల్లు భట్టి విక్రమార్క

యాదాద్రి : విద్యార్థుల భవిష్యత్తు తెలంగాణ భవిష్యత్తు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీబీనగర్ పట్టణంలోని మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగాలంటే పోషక విలువలతో ఉన్న ఆహారం అందించాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని 40 శాతం డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచామని గుర్తుచేశారు. పాలనలో భాగస్వామ్యమైన అందరూ నెలకోసారైనా హాస్టల్స్ సందర్శించాలని చెప్పారు. ఇక్కడ పిల్లలు సంతోషంగా ఉన్నారని తృప్తితో వెళు_న్నానని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

## కేసీఆర్ రైతుబంధు... రేవంత్ రెడ్డి రాబందు

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు.

డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు.

రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు.

ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి? చేసిందేంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేరవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని అన్నారు. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు.

**తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. సీఎం పదవిలో కూర్చొని రేవంత్ రెడ్డి తెలంగాణను కించపరిచారని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని దివాళాకోరు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు.

దేశంలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడారని కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారిందని రేవంత్ మాట్లాడడం వారిని అవమానపరచడమే అని అన్నారు.

కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి అనేక గొప్ప కార్యక్రమాలను ఎంతో కృషితో పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులపైన సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగోలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. మూర?ంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైందని తెలిపారు.

రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని కేటీఆర్ అన్నారు. సంవత్సరంలో లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.కేసీఆర్ అప్పు చేస్తే ప్రజలకు పంచారని.. మరి రేవంత్ అప్పు చేసి ఢిల్లీకి మూటలు పంపుతున్నారా అని ప్రశ్నించారు. దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు అని.. దివాళా తీసింది రేవంత్ రెడ్డి మెదడు అని ఎద్దేవా చేశారు. రూ. 5,943కోట్ల రెవెన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని తెలిపారు. రేవంత్ రెడ్డి నోటికి వచ్చినట్లు అబద్ధం మాట్లాడుతున్నారని మండిపడ్డారు.

**తెలంగాణ ప్రజలకు కష్టమొస్తే వెంటనే వస్తానన్న రాహుల్ గాంధీ ఎక్కడ..? కేటీఆర్**

ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆనాడు రైతు బంధు కింద రూ.10 వేలు ఇస్తే బిచ్చం అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు కష్టమొస్తే.. వెంటనే వస్తానని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు.. రాహుల్ గాంధీ ఎక్కడున్నారంటూ ప్రశ్నించారు. రైతులు కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ క్షమించరని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మోసం చేస్తుంటే రాహుల్ గాంధీ ఎక్కడున్నారంటూ మండిపడ్డారు.

తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలపై నిలదీస్తే దివాళా కోరు మాటలు చెబుతున్నారు. దేశంలోనే ధనిక రాష్ట్రం తెలంగాణ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రం అప్పులపాలైందని అధికారంలోకి రాగానే ప్రచారం చేస్తున్నారు. వందరోజుల్లో గ్యారంటీలు అమలు చేస్తామని మోసం చేశారు. మంత్రులు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అవాస్తవాలు చెబుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు.. కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగాలేదని కేటీఆర్ఎద్దేవా చేశారు.

**420 హామీల పరిస్థితి ఏంటీ..?**

హామీలు అమలు చేయమంటే తప్పుడు కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల పరిస్థితి ఏంటీ..? ఎవరిని మోసం చేయడానికి ఇన్ని హామీలిచ్చారో చెప్పాలని కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చెడగొట్టింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని.. విధ్వంసకరమైన ఆలోచనలతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కుదేలైందన్నారు. కాంగ్రెస్ ఏడాదిలో రూ.లక్షా 38 వేల కోట్ల అప్పులు చేసింది. కేసీఆర్ ప్రభుత్వం అప్పులు చేస్తే అభివృద్ధి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులతో ఏం అభివృద్ధి చేసిందని.. . అప్పులు తెచ్చిన డబ్బులు మూటలుగా పోతున్నాయా..? అని ప్రశ్నించారు.

కొత్త పెట్టుబడులు రావడం లేదు.. ఉన్న కంపెనీలు పోతున్నాయి. వాస్తవాలు స్పష్టంగా కనిపిస్తుంటే ఇలా అబద్దాలు చెప్పవచ్చా అని ప్రభుత్వాన్ని ఎండగట్టారు. ఉద్యోగుల పీఆర్సీ, డీఏ ఎగ్గొట్టేందుకు అబద్దపు లెక్కలు చెబుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్పడానికి సిగ్గనిపిస్తలేదా..? అని మండిపడ్డారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై చర్చకు సిద్ధమా అని చాలెంజ్ చేసిన కేటీఆర్.. హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం ఆగదని మరోసారి స్పష్టం చేశారు.

**చేతకాని మాటలు చెప్తారా..?**

అధికార పీఠం మీద కూర్చొని చేతకాని మాటలు చెప్తారా..? కేసులు పెట్టడం, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం.. ఇదేనా మార్పు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కడుపు కట్టుకుంటే రూ.40 వేల కోట్లు వస్తాయని రేవంత్ అన్నారు. మరి ఏమైంది.? రుణమాఫీ అందరికీ ఎందుకు చేయలేదన్నారు. ప్రభుత్వ ఖర్చులన్నీ పోను నెలకు రూ.1,734 కోట్ల మిగులు ఉంది. వాస్తవాలు ఇలా ఉంటే.. రూ.4వేల కోట్ల లోటు ఉందని అబద్దాలు చెబుతున్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, కుట్ర అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రైతులకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన కేటీఆర్**

రైతు భరోసా ఎందుకు ఇవ్వరో రేవంత్ రెడ్డి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతు భరోసాపై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు మద్దతుగా నిరసనలు తెలుపుతామని తెలిపారు.

హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా అనే దానిపై క్లారిటీ లేదని అన్నారు. ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రైతుబంధు పథకం ఉండాలా వద్దా అనేది రైతులు నిర్ణయం తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకోండి, నిలదీయండి అని పిలుపునిచ్చారు.

## సీఎంఆర్ కాలేజీ కేసులో ఇద్దరు అరెస్ట్.. బాత్రూమ్‌ల్లోకి తొంగిచూసినట్లు గుర్తింపు!

మొదటి పేజీ తరువాయి

**అసలు ఏం జరిగింది..**

మేడ్చల్ జిల్లాలోని సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ బాలికల హాస్టల్‌లో.. వాష్‌రూమ్‌లలో రహస్య కెమెరాలు ఉన్నాయని విద్యార్థులు ఆరోపించారు. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ ఘటనను తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్‌గా తీసుకుంది. ఛైర్‌పర్సన్ శారద సైబరాబాద్ పోలీసు కమిషనర్‌కు లేఖ రాశారు. ఈ ఘటనపై వేగంగా దర్యాప్తు చేయాలని కోరారు. వీలైనంత త్వరగా కమిషన్‌కు నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

**విద్యార్థుల ఆరోపణ..**

గత మూడు నెలల్లో దాదాపు 300 ప్రైవేట్ వీడియోలు రహస్యంగా రికార్డ్ చేశారని విద్యార్థులు ఆరోపించారు. వాష్‌రూమ్‌లలో రహస్య కెమెరాలను అమర్చినందుకు బాధ్యులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ సభ్యులతో కలిసి విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ ఇష్యూలో హాస్టల్ సిబ్బంది ప్రమేయం ఉండవచ్చని విద్యార్థులు అనుమానిస్తున్నారు. కళాశాల యాజమాన్యం ఈ విషయాన్ని తొక్కేయడానికి ప్రయత్నించిందని, బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని విద్యార్థులను హెచ్చరించిందనే ఆరోపణలు ఉన్నాయి.

**పోలీసులు వెర్షన్..**

సీఎంఆర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ పరిసరాలను పరిశీలించామని పోలీసులు చెప్పారు. ఈ ఘటనలో యాజమాన్యం నిర్లక్ష్యం క్లియర్‌గా కనపడుతోందన్నారు. ఇద్దరి ఫింగర్ ప్రింట్స్ లభించాయని ఇటీవల వెల్లడించారు. మెస్‌లో పనిచేసే వ్యక్తులు మాత్రమే లోపలికి వచ్చే అవకాశం ఉందన్నారు. ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారించి, ఇద్దర్ని అరెస్టు చేశారు. వీరికి చెందిన 12 సెల్ ఫోన్లను సీజ్ చేశారు. టెక్నికల్ టీం ఫోన్లని అనేక విధాలుగా పరిశీలించారని వెల్లడించారు. వాటిలో ఎలాంటి వీడియోలు, ఫోటోలు లభించలేదని పోలీసులు చెబుతున్నారు.





**ల్యాబ్‌కు ఫోన్లు!**

'ఒకవేళ డిలీట్ చేసి ఉంటారని ఫోన్లన్నీ ల్యాబ్‌కి పంపించాం. ఇప్పటివరకు అయితే ఎలాంటి వీడియోలు లభించలేదు. విద్యార్థులు భయాందోళనకు గురికావద్దు. పోలీసులు కూడా యాజమాన్యంతో మాట్లాడదాం అనుకుంటే.. అందుబాటులోకి రావడం లేదు. హాస్టల్ పరిసరాలు పరిశీలించిన తర్వాత.. సెక్యూరిటీ మెజర్మెంట్స్ యాజమాన్యం పట్టించుకోలేదని అపించింది. విద్యార్థుల స్టేట్మెంట్ రికార్డు చేశాం. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం. దర్యాప్తులో భాగంగా యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం' అని పోలీసులు చెబుతున్నారు.

## ఓయో కొత్త రూల్స్..

### పెళ్లికాని జంటలకు ఇకపై నో ఎంట్రీ

మొదటి పేజీ తరువాయి

నిన్నటి వరకు పెళ్లికాని యువతీ యువకులు తమకు నచ్చినప్పుడు ఓయో రూమ్స్ బుక్ చేసుకొని వెళ్లేవారు. కానీ, ఇకనుంచి అలాంటి వారికి బిగ్ షాక్ ఇచ్చింది ప్రముఖ హోటల్ అగ్రిగేటర్ ఓయో. నూతన సంవత్సరం సందర్భంగా కొత్త రూల్స్ ను అమల్లోకి తీసుకొచ్చింది. ఈ విషయాన్ని కంపెనీ ఆదివారం వెల్లడించింది.

నూతన సంవత్సరంలో ఓయో తీసుకొచ్చిన కొత్త రూల్స్ లో ప్రధానమైనది.. పెళ్లికాని జంటలకు రూమ్స్ ఇవ్వరు. కొత్త చెక్ -ఇన్ పాలసీ ఆధారంగా ఇకపై మీరు ఓయో రూమ్స్ బుక్ చేసుకోవాలంటే ఆన్ లైన్ కానీ, ఆఫ్ లైన్ లో ఎక్కడైనా మీకు పెళ్లి జరిగినట్లు ప్రూఫ్స్ చూపించాల్సిందే. అంటే.. మీకు పెళ్లి జరిగినట్లు నిర్ధారించే ఐడీ ప్రూఫ్స్ జత చేయాల్సి ఉంటుంది. రూమ్స్ బుక్ చేసుకునే సమయంలో మీ మధ్య రిలేషన్ ఏంటో తప్పనిసరిగా ఆధారాలతో సహా పొందుపర్చాల్సి ఉంటుంది. ఏదైనా సందర్భంలో ఇలాంటి బుకింగ్స్ ను తిరస్కరించే విచక్షణాధికారాన్ని ఓయో తన భాగస్వామి హోటళ్లకు అందించింది.

అయితే, ఇప్పుడికిప్పుడే దేశవ్యాప్తంగా ఈ రూల్స్ అమల్లోకి రాలేదు. తొలుత యూపీలోని మీరట్ నగరంలోని తన భాగస్వామ్య హోటళ్లలో మాత్రమే తక్షణమే ఈ రూల్స్ అమల్లోకి తీసుకురావాలని నిర్ధేశించింది. కొద్దిరోజులు ఈ రూల్స్ అమలుచేసి గ్రౌండ్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా కంపెనీ దీన్ని మరిన్ని నగరాలకు విస్తరించే యోచనలో ఉందని తెలుస్తోంది.

కొత్త రూల్స్ పై ఓయో నార్త్ ఇండియా రీజియన్ హెడ్ పవాస్ శర్మ మాట్లాడుతూ.. ఓయో సురక్షితమైన, బాధ్యతాయుతమైన అతిథ్యం ఇస్తుంది. కుటుంబాలు, విద్యార్థులు, ఒంటరిగా ప్రయాణం చేసేవారికి సురక్షితమైన వసతులు అందించే బ్రాండ్ గా నిలవాలని ఓయో భావిస్తోందని చెప్పారు. ఇప్పటివరకూ వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాం. కానీ, పౌరులతో కలిసి మెరుగైన సేవలు ఇవ్వాలని భావిస్తున్నాం. ప్రస్తుతానికి కొన్ని ఏరియాల్లోనే నూతన విధానాన్ని తీసుకొస్తున్నాం. దీనిపై త్వరలో సమీక్షించి దేశవ్యాప్తంగా మరికొన్ని నగరాలకు విస్తరించాలని భావిస్తున్నామని పవాస్ శర్మ పేర్కొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో ఐదంతస్తుల భవనం కూల్చివేత

హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝుళిపిస్తుంది. మాదాపూర్‌లోని అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తుంది. అయ్యప్ప సొసైటీలోని 100 ఫీట్ రోడ్డులో ప్రధాన రహదారిని ఆనుకొని అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని బుల్డోజర్ల సాయంతో హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది కూల్చివేసింది. గత ఏడాదే ఈ భవనానికి జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు ఇచ్చారు. అనంతరం హైకోర్టు కూడా ఈ భవనం అక్రమ కట్టడమని నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శనివారం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ భవనాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది ఆదివారం కూల్చివేత చేపట్టారు. ఈ బిల్డింగ్ మెయిన్ రోడ్డు పక్కనే ఉండటంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.కట్టుదిట్టమైన భద్రత మధ్య మాధపూర్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేత చేపట్టింది. హైడ్రా అక్రమంగా నిర్మించిన భవనాలను కూల్చివేసేందుకు భారీ క్రేన్‌లను మోహరించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు.

హైడ్రా కూల్చి వేతల పర్వం కొనసాగుతోంది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజీలోని అయ్యప్ప సొసైటీలో 684 గజాలలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం పరిశీలించారు. జీహెచ్ ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా.. సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల భవనాన్ని నిర్మించడంపై ఫిర్యాదులు అందాయి. దీంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. హైడ్రా, రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలసి అయ్యప్ప సొసైటీలోని వంద ఫీట్ల రోడ్డుకు ఆనుకుని ఉన్న కట్టడాన్ని ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలించారు. అక్కడికక్కడే జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజ్ నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను రంగనాథ్ పరిశీలించారు.

అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధారించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని రంగనాథ్ తీవ్రంగా పరిగణించారు. ఈ అక్రమ భవన నిర్మాణాన్ని కూల్చివేస్తున్నట్టు 14.2.24న షోకాజ్ నోటీసులను జీహెచ్ ఎంసీ జారీ చేసిందని%‰% అలాగే 26.2.24న స్పీకింగ్ ఆర్డర్ కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ తర్వాత హైకోర్టు కూడా రిట్ పిటిషన్ నంబరు 10030 ఆఫ్ 2024 పై స్పందిస్తూ అక్రమ నిర్మాణమని నిర్ధారించడమే కాకుండా చర్యలు తీసుకోవాలని 19.04.24 తేదీన ఆదేశించిందని చెప్పారు.

హైకోర్టు ఆర్డర్ ను ఆధారంగా తీసుకుని 13.06.2024 తేదీన ఇదే భవనం అక్రమమని జీహెచ్ఎంసీ కొంత భాగాన్ని కూల్చివేసిందని రంగనాథ్ వివరించారు. ఇవేవీ పట్టించుకోకుండా నిర్మాణాన్ని కొనసాగించారంటూ స్థానిక అధికారుల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు అందాయని తెలిపారు.

# పీఏ జగదీష్ వివాదం..

# వంగలపూడి అనిత ఆసక్తికర వ్యాఖ్యలు




పీఏ జగదీష్ వివాదంపై ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. తన వద్ద ప్రైవేట్ పీఏగా పనిచేస్తున్న జగదీష్ గురించి పలు ఆరోపణలు తన దృష్టికి వచ్చాయన్న వంగలపూడి అనిత.. వీటిపై తన పీఏను రెండుసార్లు హెచ్చరించానన్నారు. అయినా కూడా పద్ధతి మార్చుకోకపోవటంతో తీసేశానని అన్నారు. తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తున్నారని తెలిస్తే.. సొంత పిల్లలను కూడా పక్కన పెడతానని వంగలపూడి అనిత స్పష్టం చేశారు. విశాఖపట్నం సెంట్రల్ జైలును వంగలపూడి అనిత సందర్శించారు. జైల్లో ఇటీవలి కాలంలో జరుగుతున్న ఘటనలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు.

విశాఖపట్నం సెంట్రల్ జైలులో గంజాయి సరఫరా వార్తలు వచ్చాయన్న వంగలపూడి అనిత.. దీనిపై విచారణ జరిపి కొంతమందిని సస్పెండ్ చేశామన్నారు. ఇక ఖైదీల వద్ద సెల్ ఫోన్లు దొరకడం గురించి కూడా దర్యాప్తు చేస్తున్నామన్నారు. దొరికిన సెల్ ఫోన్లు ఎవరివనే దానిపై దర్యాప్తు జరుపుతున్నామని వంగలపూడి అనిత తెలిపారు. కొంతమంది రౌడీ షీటర్లు బయటకు వచ్చి.. మళ్లీ జైలుకు తిరిగి వచ్చే సమయంలో గంజాయిని తీసుకొస్తున్నట్లు మంత్రి అనుమానం వ్యక్తం చేశారు.

మరోవైపు సంధు జగదీష్ వంగలపూడి అనిత వద్ద సుమారు పదేళ్లుగా ప్రైవేట్ పీఏగా పనిచేస్తున్నారు. వంగలపూడి అనిత హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనపై ఆరోపణలు ఎక్కువయ్యాయి. బదిలీలు, పోస్టింగులు, సిఫార్సుల కోసం అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారని సంధు జగదీష్ మీద ఆరోపణలు వచ్చాయి. ఆయన వ్యవహార శైలి, ప్రవర్తనపైనా విమర్శలు వచ్చాయి. వంగలపూడి అనితను కలవడానికి వచ్చేవారిపట్ల ఆయన వ్యవహార శైలిపై టీడీపీ క్యాడర్ సైతం అసంతృప్తి వ్యక్తం చేసింది. అలాగే తిరుమల శ్రీవారి సిఫార్సు దర్శనాల విషయంలో సంధు జగదీష్ మీద ఆరోపణలు ఉన్నాయి.

వీటితో పాటుగా పేకాట శిబిరాలు నడిపిస్తున్నారంటూ ఆరోపణలు వచ్చాయి. మద్యం దుకాణాల్లోనూ ఆయనకు వాటాలున్నాయంటూ వార్తలు వచ్చాయి. అయితే ఇన్ని ఆరోపణలు వచ్చినప్పటికీ వంగలపూడి అనిత సంధు జగదీష్‌పై చర్యలు తీసుకోలేదు. అయితే సంధు జగదీష్ వ్యవహారం ప్రభుత్వ పెద్దల వరకూ చేరడంతోనే సంధు జగదీష్‌ను ప్రైవేట్ పీఏ పదవి నుంచి తప్పించినట్లు తెలిసింది. సంధు జగదీష్‌ను పద్ధతి మార్చుకోవాలని ఒకట్రెండు సార్లు చెప్పానని.. అయినా కూడా తీరు మార్చుకోకపోవటంతో పదవి నుంచి తీసేసినట్లు వంగలపూడి అనిత చెప్తున్నారు.



# ఆంధ్ర

# తగ్గిన జేసీ.. క్షమించమ్మా..

## పెద్దోడిని ఆవేశంలో అనేశానంటూ మాధవీలతకు సారీ





తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వెనక్కి తగ్గారు. బీజేపీ నేత, నటి మాధవీలతకు సారీ చెప్పారు. మాధవీలతను గురించి ఆవేశంలో అలా అనేశానని.. అలా మాట్లాడటం తప్పేనంటూ క్షమాపణలు చెప్పారు. ఆమెకు మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నట్లు జేసీ తెలిపారు. డిసెంబరు 31న తాడిపత్రి జేసీ పార్కులో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలపై బీజేపీ నేతలు మాధవీలత, సాదినేని యామిని విమర్శలు, ఆరోపణలు చేయడం.. వీటిని తిప్పికొట్టే క్రమంలో జేసీ ప్రభాకర్ రెడ్డి మాధవీలతపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. జేసీ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని.. మాధవీలతకు జేసీ ప్రభాకర్ రెడ్డి సారీ చెప్పారు. అయితే తన గురించి మాట్లాడిన రాజకీయ నాయకులంతా ఫ్లెక్సీ గాళ్లేనంటూ జేసీ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. మాధవీలత గురించి జేసీ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు రియాక్టయ్యారు. జేసీ ప్రభాకర్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే వారంతా ఫ్లెక్సీ గాళ్లంటూ జేసీ కీలక వ్యాఖ్యలు చేశారు.

# తిరుమల వెళ్లే వారికి అలర్ట్..

# బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు ముఖ్య గమనిక. జనవరి 7వ తేదీన అంటే మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమలల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ ఏర్పాట్లు చేసింది. జనవరి 10 నుంచి 19 వరకూ పదిరోజుల పాటు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో ద్వార దర్శనాలను పురస్కరించుకుని జనవరి ఏడో తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జనవరి ఏడో తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఆరో తేదీన సిఫార్సు లేఖలను స్వీకరించమని ఓ ప్రకటనలో తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని సూచించింది.

మరోవైపు తిరుమల శ్రీవారి ఆలయంలో ఏడాదికి నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం నిర్వహిస్తారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం, ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాల సమయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఆయా పర్వదినాలకు ముందు వచ్చే మంగళవారం నాడు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని టీటీడీ ఆగమోక్తంగా చేపడుతుంది. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా ఆ రోజు ఉదయం 6 నుంచి 10 గంటల వరకు అర్చకులు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనంద నిలయం నుంచి బంగారు వాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రిని శుభ్రపరుస్తారు.

ఇక ఆలయాన్ని శుద్ధి చేసే సమయంలో శ్రీవారి మూల విరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. ఆలయ శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం, కుంకుమ, కిచిలిగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలు కలిపిన పరిమల జలంతో ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. ఆ తర్వాత మూల విరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజలు, నైవేద్యం నిర్వహిస్తారు. అనంతరం భక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. దీంతో శ్రీవారి భక్తుల దర్శనం వేళల్లోనూ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం రోజున మార్పులు ఉంటాయి. ఉదయం 10 గంటలు దాటిన తర్వాతనే భక్తులకు దర్శన భాగ్యం లభించనుంది.

# పిన్నెల్లి ప్రధాన అనుచరుడు అరెస్ట్..

## ఎన్‌కౌంటర్ చేసినా తప్పులేదన్న టీడీపీ నేత



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు తురకా కిషోర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఉన్న తురకా కిషోర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో కిశోర్ అనేక అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు మాచర్లకు వెళ్లిన టీడీపీ నేతలు బొండా ఉమా మహేశ్వరరావు, బుద్ధా వెంకన్నపై దాడికి పాల్పడిన ఘటనలోనూ తురకా కిషోర్‌పై ఆరోపణలు ఉన్నాయి. అప్పట్లో తురకా కిషోర్ కారు అద్దాలు బద్దలు కొట్టి టీడీపీ నేతలపై దాడికి యత్నించారు. దీనిపై తెలుగుదేశం పార్టీ నేతలు అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

టీడీపీ నేతల ఫిర్యాదు మేరకు తురకా కిషోర్ మీద అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అనంతరం ఏపీలో అధికారం చేతులు మారింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎన్నికల ఫలితా అనంతరం తురకా కిషోర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. టీడీపీ నేతల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి తురకా కిషోర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే తురకా కిషోర్ హైదరాబాద్‌లో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారం ఆధారంగా హైదరాబాద్ వెళ్లిన పల్నాడు జిల్లా పోలీసులు తురకా కిషోర్‌ను అరెస్ట్ చేశారు.

మరోవైపు తురకా కిషోర్ అరెస్ట్ మీద టీడీపీ నేత బుద్ధా వెంకన్న స్పందించారు. తురకా కిషోర్ లాంటి ఆకు రౌడీలు సమాజానికి హానికరమని అన్నారు. ఇలాంటి వాడిని ఎన్‌కౌంటర్ చేసినా తప్పులేదంటూ బుద్ధా వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి అప్పటి మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి వచ్చిన ఆదేశాలతోన తురకా కిషోర్‌ను తమ మీదకు దాడి పంపించారని బుద్ధా వెంకన్న ఆరోపించారు. తురకా కిషోర్‌కు పదవులు ఆశజూపించి పురిగొల్పారని.. అయితే అదృష్టం కొద్దీ తాము తృటిలో తప్పించుకున్నామని బుద్ధా వెంకన్న చెప్పుకొచ్చారు.

# జనవరి 8న శ్రీశైలంలో

## పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం



స్వచ్ఛ శ్రీశైలం నిర్వహణలో భాగంగా ఈ నెల 8వ తేదీన పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్ర పరిధిలో విస్తృతంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టనున్నారు. ఈ విషయాన్ని శ్రీశైల ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు వెల్లడించారు. దీనికోసం తగు ప్రణాళికను రూపొందించామని చెప్పారు. స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 68 ప్రదేశాలుగా విభజించడం జరిగిందన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతి జోన్‌కు కూడా యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ మాడవీధులు, గంగాధర మండపం నుంచి తూర్పువైపున నందిగుడి వరకు గల ప్రదేశం దక్షిణం వైపున అలంకారేశ్వరాలయం గల ప్రదేశం, దర్శన క్యూకాంప్లెక్సు విరాళాల సేకరణ కేంద్ర ప్రాంగణం మరియు పరిసరాలు, అన్నప్రసాద వితరణ భవన పరిసరాలు, శ్రీలలితాంబికా వాణిజ్య సముదాయం, సీఆర్‌వో కార్యాలయ పరిసరాలు, దేవస్థానం వైద్యశాల పరిసరాలు, గంగాగౌరి సదన్ పరిసరాలు, మల్లికార్జున సదన్ పరిసరాలు, చల్లా వెంకయ్య సత్రం పరిసరాలు, గణేశసదన్ పరిసరాలు, టూరిస్ట్ బస్టాండ్ పరిసరాలు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, మల్లమ్మ కన్నీరు పరిసరాలు, పంచమఠాల పరిసరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలు, సర్వతోభద్రవన పరిసరాలు, కల్యాణకట్ట పరిసరాలు, పాతాళగంగ పాతమెట్ల మార్గం, ఆర్టీసి బస్టాండు, సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం, పాతాళగంగ మెట్ల మార్గం, పాతాళగంగ స్నానఘట్టాలు, భ్రమరాంబ అతిథి గృహ పరిసరాలు, శ్రీగిరి కాలనీ, కొత్తపేట అడ్డరోడ్లు, సాక్షి గణపతి ఆలయ పరిసరాలు, హాటకేశ్వరాలయ పరిసరాలు, ఫాలధార %-% పంచధార, శిఖరేశ్వర ఆలయ పరిసరాలు మొదలైన చోట్ల పారిశుద్ధ్య చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బందితో పాటు దుకాణాల నిర్వాహకులు, సత్రాల సిబ్బంది స్థానికులందరు కూడా పాల్గొని క్షేత్ర పవిత్రతను కాపాడటంలో సహకరించాలని కోరారు.

# దటీజ్ లోకేశ్.

## విద్యార్థిని సమస్య చెప్పిన గంటల వ్యవధిలో సీసీ కెమెరాలు.. !



ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తన దృష్టికి వచ్చే సమస్యలపై స్పందిస్తూ.. వాటిని అప్పటికప్పుడే పరిష్కరిస్తుంటారు.. సాయం కోరుతూ వచ్చ వినతుల దగ్గర నుంచి .. ఫిర్యాదుల వరకూ అన్నింటిమీద సత్వరమే లోకేష్ స్పందిస్తుంటారు. తాజాగా, ఓ ఇంటర్ విద్యార్థిని ఫిర్యాదు చేసిన గంటల్లోనే సమస్య పరిష్కరించి మరోసారి శెభాష్ అనిపించుకున్నారు. విజయవాడ పాయికాపురంలో శనివారం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి లోకేశ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం జనవరి 4 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా రమ్య అనే సీనియర్ ఇంటర్ బైపీసీ విద్యార్థిని.. తమ కాలేజీ వెలుపల రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్‌ను కోరారు. దీనికి వెంటనే స్పందించిన లోకేశ్.. సాయంత్రానికి పాయకాపురం జూనియర్ కళాశాల ఎదుట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. అంతేకాదు, విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నాయేమో కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబును ఆదేశించారు. చెప్పిన గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారం కావడంపై పాయకాపురం జూనియర్ కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక, రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదువుతున్న 1,48,419 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నారు. మొత్తం 475 జూనియర్ కాలేజీలల్లో 398 .. సమీపంలోని పాఠశాలలకు అనుసంధానమై ఉన్నాయి. దీంతో ఇంటర్ కాలేజీ విద్యార్థులకు కూడా పాఠశాలల్లోనే భోజనం తయారు చేస్తారు. మిగతా కాలేజీల్లో కోసం కేంద్రీకృత వంటశాలలను ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది.

కాగా, ఇటీవల శ్రీ కాణిపాకం వరసిద్ది వినాయక స్వామి ఆలయంలో దోపిడీపై కర్ణాటకకు చెందిన కిషోర్ గౌడ్ అనే ఓ భక్తుడు ఎక్స్ వేదికగా నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన తక్షణమే స్పందించిన చర్యలు తీసుకున్నారు. 'నారా లోకేష్ అన్న.. కాణిపాకం దేవాలయంలో దోపిడీ దారుణంగా ఉంది.... రూ.500 టికెట్ తీసుకుంటే ఒక్కరినే దర్శనానికి అనుమతిస్తారని.. అడిగితే రూల్స్ ఇంతే ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకో అన్నారు' అంటూ ట్విట్టర్‌లో తన ఆవేదన తెలియజేశారు. దీనిపై నారా లోకేశ్‌తోపాటు దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణ చేపట్టిన ఆలయ ఈవో పెంచల కిషోర్.. ఆలయ సిబ్బంది తప్పు ఉందని గుర్తించారు. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా జి. కుట్టి బాబు అనే ఉద్యోగిని విధుల నుంచి తొలగించారు.

# టికెట్ల ధర పెంపు డిమాండ్ అండ్ సప్లయ్ ఆధారంగా ఉంటుంధీ

సినిమా టికెట్ల ధరలు పెంచడం వల్ల ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా 'గేమ్ ఛేంజర్ ' సినిమా ఈ నెల పదో తేదీన విడుదల కానున్నది. ఈ నేపథ్యంలో శనివారం రాజమహేంద్రవరంలో జరిగిన మెగా పవర్ ఈవెంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ టికెట్ల ధరల పెంపు విషయంలో నెగెటివ్ ప్రచారం జరుగుతుందన్నారు. టికెట్ల ధర పెంపు డిమాండ్ అండ్ సప్లయ్ ఆధారంగా ఉంటుందని పవన్ కల్యాణ్ చెప్పారు.



# మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఖబడ్దార్ జాగ్రత్త..

## ఎంపీ డీకే అరుణ

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కింద అన్నదాతలకు కేవలం రూ.12 వేలు మాత్రం ఇస్తామని ప్రకటించడటంపై నిప్పులు చెరిగారు. మాట మార్చేసిన సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పి.. ముక్కు నేలకు రాసి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే.. మిస్టర్ రేవంత్ రెడ్డి ఖబడ్దార్ జాగ్రత్త అంటూ మాస్ లెవల్లో వార్నింగ్ ఇవ్వటం ఇప్పుడు సర్వాత్రా చర్చనీయాంశంగా మారింది.

మిస్టర్ రేవంత్ రెడ్డి.. ఖబడ్దార్ జాగ్రత్త.. చేతగాకపోతే ముక్కు నేలకురాసి దిగిపో.. అంటూ బీజేపీ ఎంపీ డీకే అరుణ మాస్ వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ.. సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. రైతులను మోసం చేస్తాం, హామీలు మమ అనిపిస్తమంటే.. అడ్డగోలు నిర్ణయాలు తీసుకుంటాము అంటే ఊరుకునేది లేదంటూ డీకే అరుణ హెచ్చరించారు. రైతు భరోసా పేరుతో రైతులను సీఎం రేవంత్ రెడ్డి నిండా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఊదరగొట్టి ఇప్పుడెందుకు రూ.12వేలే ఇస్తామంటున్నారని డీకే అరుణ ప్రశ్నించారు.

రాష్ట్రం అప్పుల పాలైంది కాబట్టి ఇప్పుడు అమలు చేయలేం అంటున్నారని గుర్తుచేసిన అరుణ.. ఎన్నికలకు ముందు ఈ హామీ ఇచ్చేటప్పుడు రాష్ట్రం అప్పుల పాలయిందని ఈ సీఎంకు తెలియదా అని నిలదీశారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అప్పుడు రూ.15 వేలు ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు రూ.12 వేలే ఇస్తామని ప్రకటించడం రైతులను నిట్టనిలువునా మోసం చేసినట్లు కాదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డిసెంబర్ 9వ తేదీనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పారని.. ఏడాది దాటినా అమలు చేయలేకపోయారని అరుణ తెలిపారు. రైతు భరోసా విషయంలో మాట తప్పినందుకు రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రైతులకు,.. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదని ఆనాడు తెలియదా.. అని ప్రశ్నించారు. కుర్చీ కోసమే అబద్ధాలు ప్రచారం చేస్తుందని బీజేపీ ఆనాడే చెప్పిందని గుర్తు చేశారు. రైతు భరోసా ఎంత మందికి ఇస్తారో కూడా అనుమానమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామన్న భయానికే ఈ ప్రకటన చేశారని అరుణ ఆరోపించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ మీద వ్యతిరేకత పెరుగుతోందన్న ఇంటెలిజెన్స్ నివేదిక మేరకే ఈ ప్రకటన చేశారని అరుణ ఆరోపించారు. రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారని.. దాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపైనే ఉందన్నారు. ముక్కు నేలకు రాసి రైతులకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు క్షమాపణ చెప్పాలన్నారు. ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే వరకు వదిలేదే లేదన్నారు.

మరోవైపు.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరెలా పెడతారని అరుణ ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్టులో జైపాల్ రెడ్డి పాత్ర ఏముందో చెప్పాలన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రాజెక్టుల కోసం కొట్లాడింది తన నాన్న చిట్టెం నర్సిరెడ్డి అని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఆయన పడిన ఆవేదన తనకింకా గుర్తుందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డితోనే తన పార్లమెంటు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని చిట్టెం నర్సిరెడ్డి ఆరోజే చెప్పారని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్ట్ కోసం సర్వే %+ూ% ఇప్పించిందే తానని తెలిపారు. రాయలసీమ నేతలు ఎంత వద్దన్నా పట్టుబట్టి పాలమూరు రంగారెడ్డికి జీవో తెప్పించానని చెప్పుకొచ్చారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఆనాడు టీడీపీలో ఉండి వ్యతిరేకించింది ఇదే రేవంత్ రెడ్డి కదా అంటూ గుర్తు చేశారు. ఏం అర్హత ఉందని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి జైపాల్ రెడ్డి పేరు పెడతారో రేవంత్ చెప్పాలన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధిలో జైపాల్ రెడ్డి పాత్ర ఏముందని దానికి ఆయన పేరు పెడతారని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ఖండిస్తున్నానని తెలిపారు.

అంత చిత్తశుద్దే ఉంటే.. కేంద్ర మంత్రిగా ఉన్న జైపాల్ రెడ్డి పాలమూరుకు జాతీయ హోదా ఎందుకు తేలేదని అరుణ ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు వచ్చింది..? పాలమూరుకు ఎందుకు రాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, సీనియర్ మంత్రులు ఈ అంశంపై పునరాలోచన చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పీఎం అవాస్ యోజన కింద నిధులు వస్తుంటే... వాటికి ఇందిరమ్మ ఇల్లు అని ఎలా పేరు పెడతారని అరుణ ప్రశ్నించారు. కావాలంటే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం నిధులతో ఇల్లు ప్రత్యేకంగా కట్టాలని.. ఇందిరమ్మ ఇండ్ల సెపరేట్‌గా కట్టాలన్నారు. పాలన చేతగాక తప్పించుకుంటే వదులుతామా..? అంటు నిప్పులు చెరిగారు.

"అసలు స్టేట్ లో ఏం జరుగుతోంది..? కాలేజీలు, హాస్టళ్లలో ఏం జరుగుతుంది. విద్యార్థినిలకు భద్రత లేకుండా పోయింది. ఆడపిల్లల బాత్రూంలలోకి కెమెరాలు ఎలా వస్తున్నాయి. ఇలాంటి ఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఏమైనా ఆలోచన చేసిందా ఈ ప్రభుత్వం. చెప్పేవి నీతులు.. సోషల్ మీడియాలో బూతులా..? ప్రశ్నిస్తే వారి పనికిమాలిన సోషల్ మీడియాలో బూతులు తిట్టిస్తావా..?" అంటూ రేవంత్ రెడ్డి సోషల్ మీడియా తీరుపై డీక్ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు.1

# భక్తి పేరుతో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ప్రభుత్వం సమర్థిస్తున్నదా?

## దళిత హెడ్మాస్టర్ తో కాళ్ళు మొక్కించిన మూకలపై చర్యలు ఎక్కడా?





మంచిర్యాల ,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): ప్రజలు వారికున్న నమ్మకాలతో దైవ భక్తితో జీవిస్తుంటే,కొంత మంది స్వార్థపరులు తమ స్వార్థ రాజకీయాలను నెరవేర్చు కోవడం కోసం భక్తి ముసుగులో నచ్చని వారిని బెదిరిస్తూ,దౌర్జన్యాలు చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారు.రంగ రెడ్డి జిల్లా తుక్కు గూడెంలో డిసెంబర్ 21 న విద్యార్థిని,విద్యార్థులకు విద్య బుద్దులు చెప్పే పాఠశాల హెడ్ మాస్టర్ ను అవమానపర్చుతు విద్యార్థి కాళ్ళు మొక్కించడం నీచమైన పని. నిందితులపై చర్యలు తీసుకోవాలని ఈ రోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో KVPS అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు. విద్యార్థి కాళు ్ళ టీచర్ తోమొక్కించడం హిందూ ధర్మామా? దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి 15 రోజులు గడిచిపోయిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు,నిందితులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించడం జరుగుతుంది.ప్రభుత్వం,జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిదులు స్పందించడం లేదంటే పరోక్షంగా భక్తి ముసుగులో ఉన్న ఉన్మాదులకు అండగా నిలుస్తున్నాట్లుగా కనిపిస్తున్నది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు పిల్లలకు విద్య,బుద్దులు చెప్పడే నేరమా? విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడు పై 50 మంది మతోన్మాద దుండగులు మూక దాడి చేయడం కిరాతక చర్య అని తక్షణమే వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. తోటి ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇది మతోన్మాదులు, మనువాదులు చేసిన సిగ్గుమాలిన అన్నారు. నిజంగా దైవ భక్తి ఉన్నవారు ఎవ్వరు కూడ ఇలాంటి పనికి మాలిన పని చెయ్యరు. ఆచార్యదేవోభవ అని కొలిచే వారితో కాళ్లు మొక్కిస్తు,కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ ఎంను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు .విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు తక్షణమే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.లేనట్లయితే జిల్లా వ్యాప్త ఆందోళన చేస్తామని తెలియజేయడం జరుగుతుంది. ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాల,రాజకీయ పార్టీలు,పౌర సమాజం ఖండించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నము.భక్తి ముసుగులో బడిపంతులు పై దాడి చేస్తారా అని ప్రశ్నించారు. టీచర్ చేత విద్యార్థి కాళ్లు మొక్కించాలని హిందూ ధర్మం చెప్పిందా?లేదా? దేవుడు చెప్పాడా? అని వారు ప్రశ్నించారు. దౌర్జన్యం చేయడానికి కూడా జైశ్రీరామ్ అనే పదం వాడుతారా అని ప్రశ్నించారు.ఈ ఘటనకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాజవేణు సామాజిక న్యాయవేదిక జిల్లా కన్వీనర్ రంగు రాజేశం,సామాజిక కార్యకర్త భీం పుత్ర శ్రీనివాస్, తెలంగాణ రైతు (సంఘం %ూ×ఖూ%) జిల్లా అధ్యక్షులు సంకె రవి,మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు దేవి సత్యం,రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు,దళిత బహుజన నాయకులు కనకరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి సబ్ స్టేషన్ శంకుస్థాపన చేశారు



పరకాల ,05 జనవరి ( క్రాంతి న్యూస ): వరంగల్ జిల్లా గీసుకొండ మండలం విశ్వనాధపురం లో గ్రామంలో రూ 8 కోట్ల 40 లక్షలతో నిర్మించే మూడు 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ లకు ఆదివారం శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు. పాల్గొన్న ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఎన్పిడిసిఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి, తదితరులు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన నియోజక వర్గ సభలో మాట్లాడనున్నారు బట్టి విక్రమార్క.

# భూమిలేని నిరుపేదలకు రూ. 12వేల ఆర్థిక చేయుత

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం

## ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని వ్యవసాయాన్ని పండుగ చేయాలని ఉద్దేశంతో నిన్న సాయంత్రం జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు భరోసా పై కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు యాదయ్య ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సమద్ద్ గారు ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26 నుండి అంటే రాజ్యాంగం జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు మూడు పథకాలను అమలులోకి తేవడం పట్ల చాలా సంతోషకరమని సాగుచేసిన భూములకే రైతు భరోసా కింద ఎకరాకు 12 వేలు చెల్లింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కుటుంబ రైతులందరికీ ఏడాదికి రూ 12 వేలు అందించడం అదేవిధంగా 10 ఏళ్లు ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజలు అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం చేయాని రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్లకు, పరిశ్రమల భూములకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వందల ఎకరాలను కబ్జా చేసిన నాయకుల భూములకు ఇచ్చి రైతు బంధు పేరుతో రూ 22 వేల కోట్లు ప్రజాధనాన్ని బీఆర్ఎస్ నాయకులు దుర్వినియోగం చేసి నిజమైన రైతులకు ఇవ్వకుండా అసాములైన పెద్ద పెద్ద రైతులకు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా తయారు చేసింది ని తెలియజేస్తున్నాను. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వన్న ఎలాంటి షరతులు లేకుండా సాగు చేసి పంట పండించే ప్రతి రైతుకు అందే విధంగా పంట పెట్టుబడి కోసం ఆర్థిక సాయం ప్రకటించి రైతు భరోసా ఇవ్వడం పట్ల చాలా సంతోషకరమైన విషయమని అలాగే పాలమూరు ముద్దుబిడ్డ అయినా దివంగత నేత ఎస్ జైపాల్ రెడ్డి గారి పేరుతో పాలమూరు ప్రాజెక్టుకు పేరు పెట్టడం చాలా సంతోషమని తెలియజేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం పైన ప్రజల ఆశీస్సులు, దేవుని దివ్యనలు ఉండేలా ప్రార్థించాలని ప్రజలను కోరుతున్నాను.

# టేకులపల్లి గోపాల్ రెడ్డి గారి ఆత్మకథాత్మక నవల ఆవిష్కరణ





మెదక్ ,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఈరోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు టేకులపల్లి గోపాల రెడ్డి రచించిన ఆత్మకథ జీవన స్రవంతి రెండవ సంపుటిని వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పోచారం గ్రామానికి చెందిన టేకులపల్లి గోపాల్ రెడ్డి గారికి దృష్టిలోపం ఉన్నా కూడా తన మనసులో బాల్యం నుండి నేటి వరకు దాచుకున్న జ్ఞాపకాలను ఆత్మకథ రూపంలో ఆవిష్కరించినందుకు అభినందించారు. కళాశాల తెలుగు విభాగం మరియు తెలంగాణ రచయితల సంఘం మెదక్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విశ్రాంత తెలుగు ఉపన్యాసకులు, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వాధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ రచన గురించి మాట్లాడుతూ గోపాల్ రెడ్డి గారితో తనకు గల సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ రెండవ సంపుటిలో తాను ఉద్యోగంలో చేరినప్పటినుండి పదవీ విరమణ అయ్యేంతవరకు జరిగిన విషయాలను పొందుపరచారని తెలిపారు. తన మనస్సుతోనే అన్నింటినీ వీక్షించి చక్కగా రాశారని అన్నారు. మూడవ సంపుటి కూడా రానున్నదని అభినందించారు. ఈ ఆత్మకథ ను ప్రముఖ ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ బెల్లంకొండ సంపత్ కుమార్ పుస్తక సమీక్ష చేసారు. గోపాలరెడ్డి గారి బాల్యము నుండి ఉద్యోగం లో చేరే వరకు వరకు జరిగిన సంఘటనలను చక్కగా విశ్లేషించారు. వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ మాట్లాడుతూ గోపాల్ రెడ్డి జీవితం లోని అనేక అనుభవాలు, కష్టాలు, నష్టాలు, సుఖ దుఃఖాలు, సంఘర్షణలు, భాధలు అన్నీ పుస్తక రూపంలోకి తీసుకురావడం గర్వించదగినదని ప్రశంసించారు. నాలుగేళ్ల వయసులో దృష్టిని కోల్పోయి, బ్రెయిలీ లిపిని నేర్చుకొని , వాటిని అక్షరీకరించిన విధము అందరికీ ఆదర్శమని అన్నారు. తనని ఈ పుస్తకానికి ముందుమాట రాయమని కొరటం, ఆవిష్కరించమని కొరటం తన అదృష్టం అని అన్నారు. టేకులపల్లి గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ దురదృష్టవశాత్తు తాను దృష్టిని కోల్పోయినా కూడా చిన్నప్పటినుండి నేటి వరకు జరిగిన అన్ని సంఘటనలను గుర్తుంచుకునే శక్తినీ పరిస్థితులు కల్పించాయని అన్నారు. అలాగే తాను చెప్పిన విషయాలను అన్నింటిని జాగ్రత్తగా అక్షరీకరించిన శ్రీమతి ధూళిపాళ అరుణను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విషయంలో తన అర్ధాంగి, కుమారుడు, కోడలు, మనవరాలు అందించిన సహాయ సహకారాలు మరువలేనివని తెలిపారు. పుస్తక ఆవిష్కరణ తరువాత మొదటి ప్రతిని తన కుమారునికి రెండవ ప్రతిని కోడలికి, మూడవ ప్రతిని మనవరాళ్లకు అందించారు. ఈ రచనను తన అర్ధాంగి కి అంకితం చేసానని అన్నారు. తన జీవన నావ ఈ విధంగా కొనసాగటంలో తన అర్ధాంగి పట్ల కృతజ్ఞతను ప్రకటించుకున్నాడు. ఈ కార్యక్రమంలో డా. నాళేశ్వరం శంకర్, ప్రొఫెసర్ రజనీ, డా . వద్ల శంకర్, తెలంగాణ రచయితల సంఘం హైదరాబాద్ శాఖ అధ్యక్షులు శ్రీ రాములు, తెలంగాణ రచయితల సంఘం మెదక్ శాఖ అధ్యక్షులు కవిత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వామనమూర్తి, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ తిరుమలరెడ్డి, వేణుగోపాల్ శర్మ, డాక్టర్ అరుంధతి, డాక్టర్ సుధాకర్, డాక్టర్ జ్ఞానానందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రాగుల సుధాకర్ నిర్వహించారు.

# పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా



వనపర్తి ,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని వ్యవసాయాన్ని పండుగ చేయాలని ఉద్దేశంతో నిన్న సాయంత్రం జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు భరోసా పై కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు యాదయ్య ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సమద్ద్ గారు ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26 నుండి అంటే రాజ్యాంగం జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు మూడు పథకాలను అమలులోకి తేవడం పట్ల చాలా సంతోషకరమని సాగుచేసిన భూములకే రైతు భరోసా కింద ఎకరాకు 12 వేలు చెల్లింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కుటుంబ రైతులందరికీ ఏడాదికి రూ 12 వేలు అందించడం అదేవిధంగా 10 ఏళ్లు ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజలు అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం చేయాని రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్లకు, పరిశ్రమల భూములకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వందల ఎకరాలను కబ్జా చేసిన నాయకుల భూములకు ఇచ్చి రైతు బంధు పేరుతో రూ 22 వేల కోట్లు ప్రజాధనాన్ని బీఆర్ఎస్ నాయకులు దుర్వినియోగం చేసి నిజమైన రైతులకు ఇవ్వకుండా అసాములైన పెద్ద పెద్ద రైతులకు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా తయారు చేసింది ని తెలియజేస్తున్నాను. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వన్న ఎలాంటి షరతులు లేకుండా సాగు చేసి పంట పండించే ప్రతి రైతుకు అందే విధంగా పంట పెట్టుబడి కోసం ఆర్థిక సాయం ప్రకటించి రైతు భరోసా ఇవ్వడం పట్ల చాలా సంతోషకరమైన విషయమని అలాగే పాలమూరు ముద్దుబిడ్డ అయినా దివంగత నేత ఎస్ జైపాల్ రెడ్డి గారి పేరుతో పాలమూరు ప్రాజెక్టుకు పేరు పెట్టడం చాలా సంతోషమని తెలియజేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం పైన ప్రజల ఆశీస్సులు, దేవుని దివ్యనలు ఉండేలా ప్రార్థించాలని ప్రజలను కోరుతున్నాను.

# ఆరోగ్య క్రాంతి



## రోజూ ఒక కప్పు దానిమ్మ జ్యూస్‌ను తాగి చూడండి

హెల్త్ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఎరుపు రంగులో చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా మనకు దానిమ్మ పండ్లు కనిపిస్తాయి. ఇవి మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కనుక దానిమ్మ పండ్లను మనం ఎప్పుడైనా తినవచ్చు. సాధారణంగా చాలా మంది కేవలం జ్వరం వచ్చినప్పుడు లేదా శస్త్ర చికిత్స జరిగినప్పుడు మాత్రమే దానిమ్మ పండ్లను తింటుంటారు. లేదా వాటి రసం తాగుతుంటారు. కానీ వాస్తవానికి ఈ పండ్లను మనం రోజూ తినాలి. అయితే ఈ పండ్లను తినడం ఇష్టం లేనివారు వీటి జ్యూస్‌ను అయినా సరే రోజూ తాగవచ్చు. రోజూ ఒక కప్పు మోతాదులో దానిమ్మ పండ్ల జ్యూస్‌ను తాగితే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.

గుండె పనితీరుకు..

దానిమ్మ పండ్లలో శక్తివంతమైన యాంటీ



ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు వంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగుతుంటే హైబీపీ నియంత్రణలోకి వస్తుంది. కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా ఉంటుంది. దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీంతో ఆర్థరైటిస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ నుంచి విముక్తి లభిస్తుంది. అదేవిధంగా క్యాన్సర్ కణాల నాశనం అవుతాయి. క్యాన్సర్ పెరగకుండా చూసుకోవచ్చు.


జీర్ణ వ్యవస్థకు..

దానిమ్మ పండ్ల రసాన్ని సేవించడం వల్ల జీర్ణ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. ముఖ్యంగా విరేచనాలు తగ్గుతాయి. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం దానిమ్మ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా ప్రోస్టేట్ క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

చర్మం యవ్వనంగా కనిపిస్తుంది..

దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతో చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, కళ్ల కింద ఏర్పడే నల్లని వలయాలు తగ్గిపోతాయి. దానిమ్మ పండ్ల జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల మెదడు యాక్టివ్‌గా మారుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే అల్జీమర్స్ రాకుండా చూసుకోవచ్చు. దానిమ్మ పండ్ల రసాన్ని తాగితే శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. ఇలా దానిమ్మ పండ్ల రసాన్ని రోజూ సేవించడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

## కొలెస్ట్రాల్ను క్లీన్ చేయండి ఇలా..



హెల్త్ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): ప్రస్తుత తరుణంలో కొలెస్ట్రాల్ చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఎవరి శరీరంలో అయినా సరే కొలెస్ట్రాల్ పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే ముఖ్య కారణం అస్తవ్యస్తమైన జీవన విధానం అనే చెప్పవచ్చు. సరైన ఆహారం తినకపోవడం, జంక్ ఫుడ్ అధికంగా తినడం, వ్యాయామం చేయకపోవడం, రాత్రి పూట ఆలస్యంగా నిద్రించడం, నిత్యం గంటల తరబడి కూర్చుని పనిచేయడం వంటివి కొలెస్ట్రాల్ పెరిగేందుకు కారణం అవుతున్నాయి. ఈ క్రమంలోనే శరీరంలో కొలెస్ట్రాల్ పేరుకుపోతే గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఉంటాయి. మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఒకటి ఎల్‌డీఎల్. దీన్నే చెడు కొలెస్ట్రాల్ అంటారు. అలాగే హెచ్‌డీఎల్ అని ఇంకో కొలెస్ట్రాల్ ఉంటుంది. దీన్నే మంచి కొలెస్ట్రాల్ అంటారు. మన శరీరంలో ఎల్‌డీఎల్ పెరగకుండా ఉండాలంటే హెచ్‌డీఎల్ స్థాయిలను పెంచాల్సి ఉంటుంది. ఇందుకు గాను పలు ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది.

వంట నూనెలు..

మీరు వంటకు వాడే ఆయిల్స్‌లో మార్పు చేసుకోవడం వల్ల శరీర కొలెస్ట్రాల్ లెవల్స్‌ను కూడా అదుపు చేయవచ్చు. ముఖ్యంగా కనోలా, సన్ ఫ్లవర్ వంటి ఆయిల్స్‌ను వాడడం వల్ల ఫలితం ఉంటుంది. అయితే వీటిని కోల్డ్ ప్రెస్డ్‌గా తీసుకోవాలి. రిఫైన్డ్ ఆయిల్స్ వాడకూడదు. గానుగలో పట్టిన ఆయిల్స్ అయితే మంచిది. ఇవి ఎల్‌డీఎల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. హెచ్‌డీఎల్ స్థాయిలను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే తాజా పండ్లు, కూరగాయలను అధికంగా తినాల్సి ఉంటుంది. రోజూ భిన్న రకాల పండ్లతోపాటు పచ్చి కూరగాయల సలాడ్స్‌ను అధికంగా తింటుండాలి. వీటిలో అనేక విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతాయి.

మసాలా దినుసులు..

మద్యం సేవించడం అలాగే పొగ తాగడం వల్ల శరీరంలో ఎల్‌డీఎల్ బాగా పెరిగిపోతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. కనుక ఈ రెండు అలవాట్లను మానేయాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గడాన్ని గమనించవచ్చు. దీంతో గుండె పనితీరు మెరుగు పడుతుంది. హైబీపీ తగ్గుతుంది. శరీరంలో రక్త ప్రసరణ సాఫీగా జరుగుతుంది. మనం నిత్యం వంటల్లో వాడే మసాలా దినుసులు కూడా ఎల్‌డీఎల్‌ను తగ్గించేందుకు సహాయ పడతాయి. ముఖ్యంగా లవంగాలు, దాల్చిన చెక్క, యాలకులు, సోంపు గింజలు, పసుపు, వెల్లుల్లి, అల్లం వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇవి గుండెను సైతం ఆరోగ్యంగా ఉంచుతాయి.

సోయా ప్రోటీన్..

మటన్ లేదా బీఫ్‌ను అధికంగా తింటున్నా కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. కనుక వీటికి బదులుగా చేపలు, ప్రాన్స్, స్కిన్ లెస్ చికెన్, కోడిగుడ్డు తెల్ల సొన వంటి ఆహారాలను తీసుకోవాలి. అలాగే పప్పు దినుసులను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటి వల్ల ఎల్‌డీఎల్ స్థాయిలను గణనీయంగా తగ్గించుకోవచ్చు. రోజూ కనీసం 25 గ్రాముల సోయా ప్రోటీన్ ను తింటున్నట్లయితే ఎల్‌డీఎల్‌ను తగ్గించుకోవచ్చు. సోయా తోఫు లేదా పాలను కూడా తీసుకోవచ్చు. వీటిని తీసుకుంటే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. గుండెకు ఎంతో మేలు చేస్తాయి. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి. ఇలా పలు ఆహారాలను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

## సోయాబీన్స్‌తో ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు



హెల్త్ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): సోయాబీన్స్ అనేవి బఠానీ కుటుంబానికి చెందినవి. సోయా పాలు, టోఫు తయారీలో సోయాబీన్స్‌ను ఉపయోగిస్తారు. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. సోయాబీన్స్ తినడంతో వివిధ సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. తరచూ మనం తినే ఆహారంలో దీన్ని భాగంగా చేర్చుకోవటం వల్ల పుష్కలమైన ప్రయోజనాలను పొందుతారని చెబుతున్నారు. సోయాబీన్స్‌ను తీసుకోవడంతో రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరాయిల్ స్థాయిలు చాలా వరకు తగ్గుతాయి. దీంతో రక్తప్రసరణలో ఇబ్బందులు ఏర్పడవు. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. సోయాబీన్స్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. సోయాను తీసుకోవడంతో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మ ఎలాస్టిసిటీని పెంచుతుంది. దీంతో ముడతలు రావు. చర్మం మెరుస్తుంది. సోయాబీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడంతో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం చాలా వరకు తగ్గుతుంది. సోయాబీన్స్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్ మాదిరి పని చేస్తాయి. ఈస్ట్రోజన్ స్థాయిలను ఇది రెగ్యులేట్ చేస్తాయి. సోయాబీన్స్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడంతో టైప్ 2 డయాబెటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. సోయాబీన్స్ తీసుకోవడంతో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇందులో ఉన్న ఫైటోకెమికల్స్, యాంటీఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి ఉపశమనం అందిస్తాయి.సోయాబీన్ పానీయాల్లో ఐసోఫ్లేవోన్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడతాయి. సోయాబీన్ తీసుకోవడంతో జుట్టు కుదుళ్ల నుంచి బలంగా మారుతుంది. సోయాబీన్‌ను తీసుకోవడంతో సులభంగా బరువు తగ్గవచ్చు. సోయాబీన్స్ రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో సులభంగా బరువు తగ్గవచ్చు. సోయాబీన్స్‌ను తీసుకోవడంతో ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని తినడంతో నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. నిద్ర లేమి సమస్యలు దూరం అవుతాయి. ఎముకలను బలంగా మార్చడంలో సోయా బీన్స్ సహాయపడతాయి. ముఖ్యంగా మహిళల్లో మెనోపాజ్ సమయంలో ఎముకలు బలహీనంగా మారుతాయి. ఈ టైంలో సోయా ఉత్పత్తులు తినడం మంచిది.

# వరుసగా రెండోసారి..
# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆస్ట్రేలియా



స్పోర్ట్స్ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది. జూన్‌లో జరిగే ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా గద కోసం పోరాడనున్నాయి. రెండేండ్ల క్రితం జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా ట్రోఫీని ముద్దాడింది.కాగా, సిడ్నీ వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో ఆసీస్ ఘన విజయం సాధించింది. భారత్ విధించిన 162 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (41), కొన్‌స్టాప్ (22) భారత బౌలర్లపై తొలి నుంచే ఎదురుదాడికి దిగారు. దూకుడుగా ఆడుతూ లక్ష్యాన్ని తగ్గించేకు ప్రయత్నించారు. వారిద్దరూ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్, స్టీవ్ స్మిత్ ఆకట్టుకోలేకపోయారు. అయితే ట్రావిస్ హెడ్ (34), వెబ్‌స్టర్ (39) మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు.దీంతో పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1 తేడాతో గెలుపొందింది. 2016-17 నుంచి 2022-23 మధ్య నాలుగుసార్లు భారత్ ఈ ట్రోఫీని సొంతం చేసుకున్నది. ఇప్పుడు బీజీటీ సిరీస్‌లో ఓడింది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియాకు ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఆశలు గల్లంతయ్యాయి. 2023-25 డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్‌కు ఇదే చివరి మ్యాచ్. సిరీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో 2021, 2023లో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరిన భారత్ ఈసారి అర్హత సాధించలేకపోయింది.

# ఇప్పట్లో రిటైర్ కాను



స్పోర్ట్స్ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): భారత స్టార్ క్రికెటర్ రోహిత్‌శర్మ..తన రిటైర్మెంట్ వార్తలపై స్పష్టత ఇచ్చాడు. ఆస్ట్రేలియాతో ఆఖరి టెస్టులో అనూహ్యంగా తప్పించడంపై రోహిత్ తనదైన శైలిలో స్పందించాడు. గత కొన్ని రోజులుగా వస్తున్న వరుస కథనాలకు హిట్‌మ్యాన్ చెక్ పెట్టాడు. రెండో రోజు ఆటలో విరామం సందర్భంగా రోహిత్ వ్యాఖ్యాలతో మాట్లాడుతూ ‘నేను ఇప్పట్లో రిటైర్ కాను. ఫామ్‌లో లేను కాబట్టే చివరి టెస్టు నుంచి తప్పుకున్నాను. అంతేకానీ వేరే ఉద్దేశం లేదు. ఫామ్‌లో లేని ప్లేయర్‌ను ఏ జట్టు మోయలేదు. అందుకే నా స్థానంలో మెరుగైన ప్రదర్శన కనబరిచే ప్లేయర్ అవకాశం ఇచ్చారు.ఇదే విషయాన్ని కోచ్, మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లాను. అంతేకానీ రిటైర్ అవుతున్నట్లు కొందరు అదే పనిగా వార్తలు రాస్తున్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు రాయడం సరైంది కాదు’ అని అన్నాడు. అయినా తాను ఇక్కడికి వచ్చింది విశ్రాంతి తీసుకోవడానికి కాదు ఆడటానికే. సిడ్నీ టెస్టు నుంచి వైదొలుగాలనే నిర్ణయం కఠినమైనదైనా..జట్టు అవసరాల కోసం ఇది తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నాడు. ‘2007లో తొలిసారి డ్రెస్సింగ్ రూమ్‌కు వచ్చినప్పటికీ ఇప్పటి వరకు మ్యాచ్ గెలువాలనే చెబుతుంటాను. కొన్నిసార్లు జట్టుకు ఏం అవసరమో మనం అర్థం చేసుకోవాలి. జట్టు ప్రయోజనాలకు అనుగుణంగా మనం మారాల్సి ఉంటుం ది. ఫామ్‌లో లేకుండా జట్టులో కొనసాగడం సరైంది కాదు. జట్టుకు ఏది లాభిస్తుందో అది చేయాలి’అని హిట్‌మ్యాన్ పేర్కొన్నాడు.మరోవైపు పుకార్లపై స్పంది స్తూ ‘ఎవరో ఏదో అనుకుంటున్నారని ఆలోచించే వ్యక్తిని కాదు. విమర్శల వల్ల కెప్టెన్సీ పద్ధతి మార్చుకోలేను. నా ఆట పై, కెప్టెన్సీపై ఎలాంటి అనుమానం లేదు. కెప్టెన్సీ విషయంలో పద్ధతి మార్చుకోవడం లేదు. కొన్నిసార్లు నిర్ణయాలు తప్పుకావచ్చు. బు మ్రా తర్వాత కెప్టెన్ ఎవరో ఇప్పుడే చెప్పలేను. కాలమే నిర్ణయిస్తుంది. చాలా మంది యువకులు క్యూలో ఉన్నారు. సీనియర్ల నుంచి నేర్చుకుంటూ వాళ్లు మరింత ముందుకు సాగాల్సి ఉంటుంది’ అని అన్నాడు. అయి నా భారత కెప్టెన్‌గా వ్యవహరించడం అంత సులువు కాదన్న రోహిత్..అదోక గౌరవంగా భావిస్తానని స్పష్టం చేశాడు.

# బుమ్రాకు గాయం!

స్పోర్ట్స్ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): భారత తాత్కాలిక కెప్టెన్ జస్‌ప్రీత్



బుమ్రా గాయపడ్డాడు. ఆస్ట్రేలియాతో ఐదో టెస్టు రెండో రోజు ఆటలో బుమ్రా వెన్నునొప్పికి గురవ్వడం ఒకింత ఆందోళనకు గురి చేసింది. భోజన విరామం తర్వాత ఒక ఓవర్ వేసిన బుమ్రా వెంటనే మైదానాన్ని వీడాడు. బుమ్రా స్థానంలో సర్ఫరాజ్‌ఖాన్ ఫీల్డింగ్‌కు రాగా విరాట్ కోహ్లీ స్టాండింగ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. జట్టు వైద్య సిబ్బందితో కలిసి బుమ్రా స్కానింగ్ పరీక్షలకు వెళ్లాడు. అయితే మ్యాచ్ జరుగుతున్నప్పుడే తిరిగి స్టేడియానికి చేరుకున్న స్టార్ స్పీడ్‌స్టర్ గాయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.‘ముందస్తు జాగ్రత్తగా బుమ్రా స్కానింగ్ పరీక్షలు నిర్వహిం చాం. అతను బ్యాటింగ్ చేసేందుకు పెద్దగా ఇబ్బందేమి లేదు. కానీ బౌలింగ్ చేయాలా వద్దా అనేది ఆదివారం తేలుతుంది’ అని జ ట్టు వర్గాలు పేర్కొన్నాయి. బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో ప్రస్తుతం బుమ్రా టాప్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. ఆసీస్ బ్యాటర్లకు కొరకరాని కొయ్యగా వికెట్ల వేట సాగిస్తున్నా డు. ఒక వేళ గాయం తీవ్రతతో బౌలింగ్‌కు రాకపోతే..భారత గెలుపు అవకాశాలపై కచ్చితంగా ప్రభావం చూపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణ షూటర్స్ శభాష్



స్పోర్ట్స్ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): నేషనల్ షూటింగ్ చాంపియన్‌షిప్-24లో సత్తా చాటిన తెలంగాణ పోలీసు షూటర్స్‌ను రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు. శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయం లో వారికి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు.జాతీయ షూటిం గ్ పో టీల్లో 25మీటర్ల ర్యాపిడ్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో నారాయణదాసు, రైఫి ల్ ప్రోన్ వ్యక్తిగత కేటగిరీలో సువర్ణ కాంస్య పతకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ మహేశ్ భగవత్, స్పోర్ట్స్ ఐజీజీ రమేశ్ పాల్గొన్నారు.




# సినిమా న్యూస్

# హాట్ లుక్‌లో పొలిమేర నటి



మూవీ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): పొలిమేర ఫ్రాంచైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల . ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.

# త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల నా ఆనందం కోల్పోయాను..




మూవీ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): ఇండస్ట్రీ సమస్యలతోపాటు సామాజిక అంశాలపై ఎప్పటికపుడు తనదైన శైలిలో స్పందిస్తుంటుంది నటి పూనమ్ కౌర్ . ఏదో ఒక ట్వీట్‌తో వార్తల్లో నిలుస్తుండే ఈ భామ తాజాగా ఎక్స్‌లో చేసిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది. త్రివిక్రమ్ పై చాలా కాలం క్రితమే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అతని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా. త్రివిక్రమ్ వల్ల నా జీవితంలో ఆనందం కోల్పోయాను. ఇప్పటివరకు త్రివిక్రమ్‌ను ఎవరూ ప్రశ్నించలేదు. త్రివిక్రమ్‌కు పెద్దల సపోర్ట్ ఉందని ట్వీ చేసింది పూనమ్ కౌర్ .అయితే దీనిపై మా అసోసియేషన్ స్పందించింది. మా అసోసియేషన్ కోశాధికారి శివబాలాజీ మాట్లాడుతూ.. మాకు పూనమ్‌కౌర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నాడు. ట్వీట్ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మా అసోసియేషన్, కోర్టును ఆశ్రయిస్తే పూనంకౌర్‌కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశాడు శివబాలాజీ. మరి ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.మహిళలెవరికీ సమస్య ఉండదు..పూనమ్ కౌర్ సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదంటూ ఇటీవలే ఓ ట్వీట్ చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఏంటీ విలన్‌గా కూడా కనిపించబోతున్నాడా..?



మూవీ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య నటించిన కంగువ అభిమానులను నిరాశ పరిచిన విషయం తెలిసిందే. అయితే నిరాశలో ఉన్న తన ఫాలోవర్లు, ఫ్యాన్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు.ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి సూర్య 45 . ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆర్జే బాలాజీ కూడా కనిపించబోతున్నాడట.తాజా వార్తల ప్రకారం ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ సూర్య 45లో నెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే సూర్య నుంచి ఎలాంటి పర్‌ఫార్మెన్స్ రాబడతాడని అభిమానులు మాత్రం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నాడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి.ఆర్జే బాలాజీ టీం నుంచి కొన్ని రోజుల క్రితం కోయంబత్తూరు అగ్రికల్చర్ కాలేజీలో షూటింగ్ సెట్ వర్క్ పనులకు సంబంధించిన విజువల్స్, స్టిల్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో చెన్నై సుందరి త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇక స్క్రిప్ట్‌లోని కోర్ పాయింట్‌పై ప్రభావం పడకుండా సూర్య సార్ కోసం సూర్య 45లో చాలా మార్పులు చేశామని.. సినిమా టైటిల్ కూడా ఫైనల్ చేశామని సూర్య 45 ఇప్పటికే క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే

## జనతాగ్యారేజ్ నటుడి బాక్సాఫీస్ ఊచకోత..



మూవీ న్యూస్,05 జనవరి ( క్రాంతి న్యూస్ ): జనతాగ్యారేజ్, ఖిలాడీ, యశోద సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ . ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇటీవలే మార్కో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి సృష్టిస్తోంది. తొలి ఏ రేటెడ్ మలయాళం మూవీగా ప్రేక్షకుల ముందుకొచ్చిన మార్కో రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయింది.యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదలై మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇషాన్ శౌకత్, అభిమన్యు ఎస్ థిలకన్, యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్, సిద్దిఖీ కీలక పాత్రల్లో నటించారు. రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. షరీఫ్ అహ్మద్ తెరకెక్కించారు. మరి ఈ చిత్రం రాబోయే రోజుల్లో ఎలాంటి ట్రెండ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com